ఒకప్పుడు రాధను నా స్త్రా మన్నారు. నేనే ఒప్పుకో దు. నాకు రాధంటే ఇష్టమూ దు, అసహ్యమూ లేదు. రాధను నేను పెళ్ళాడితే నేను తరిస్తానని ాని, రాధ తరిస్తుందనిగాని నాకు నః ్కం చిక్క లేదు. నేనసలు ఒకరిని సుఖ పెట్టగలవాణ్ణి కాను. సుఖపడ నికి కొంత అమాయకత్వం కా ాలి. మనుషులు పొందే సుఖాను ాతి అంతా ఆదిమానవుల అన వం నుంచే వస్తుందని ఫ్రాయిడ్ అన ట్టు. అదే అయితే నాలో శిలాః గం దాదావు లేదనేచెప్పొచ్చు. అ ంతే నన్నెరిగిన వాళ్లు మాత్రం ః లో ఆధునిక నాగరికత లేదంః రు. నిజం ఏమిటో మరి.

ఏమిటో చెప్తున్నాన ... అవును, రాధను చేసుకోమని లు గురూ నాతో అన్నప్పుడు ే ుకో నన్నాను. ఎందుకన్నానో ా క్కి చెప్పలేదు. మనుషులు అః టికీ ప్రశ్నలు వేస్తారు... ఎందుకు నేను కోవూ? రాధ అందం నచ్చః ాఠ? దాని స్కూలు ఫైనలు చదువు నీకు నచ్చలేదా? కట్నం ాగా కావాలా? ...

ఒక దేభ్యంగాడు, రా ంటే నీకు ప్రేమ లేదా అని కూడా అడి గాడు.

నాకు ప్రశ్నలు వేసేవాః ంటే మంట. తమకు తెలిని విషః ాలు తెలిసినట్టు నటించేవాళ్ళంటే మరీ మంట.

రాధను నేను పెళ్ళాడ ్నది నాకు పెళ్ళిలో నమ్మకంలేక. నేను పుట్టి పెరిగిన పాతికేళ్ళలో క్క మెచ్చుకోదగిన దాంపత్యం ః ాడా చూడలేదు. ఒక ఆడదీ ఒక మః డూ కలిసి యావజ్జీవం సు ంగా దాంపత్యం ఏడుస్తారనుకోవట న్న ఫిలిప్ సూపర్ స్టిషన్ నె నక్కడా చూడలేదు. ఇద్దరు మనుషుల చేతులు కలిసి సంకెళ్ళు వేసినట్టే. ఫలిత మేమిటి? ఆడవాళ్లు తమ భర్తలకన్న ఎంత హీనుడైనా పరాయివాడే నయమనుకోవటం, వాడిలో లేని మంచి చూడటం, ధైర్యం ఉంటే వాడికోసం తహ తహ లాడటం, చాతనైతే వాడితో రంకు సాగించటం.

పెళ్ళి గురించి నా విశ్వాసం ఒక్క ముక్కలో చెబుతాను. ప్రపంచంలోకల్లా నీకు ఎక్కువ ద్వేషమూ, అసహ్యమూ ఉన్న దాన్ని పెళ్ళాడు. ఆ పని చెయ్యలేవు, నాకు తెలుసు. అంచేత పెళ్ళీ పెటాకులూ అనక గమ్మునుండు.

నా ఖర్మకాలి, నేను జీవితంలో కుళ్లే చూశాను. అందులో సుగం ధాలు ఆఘ్రాణించినట్టు కనపడే వాళ్ళను చూస్తే నాకు తగని మంట.

చాలామందికి — దాదావు అందరికీనీ — తాము మనుషులను మహా అర్థం చేసుకోగలమని కత్తి

లేని నమ్మకం. అటువంటి వాళ్ళే తమ తల్లులనూ, తోబుట్టువులనూ కూడా అర్థంచేసుకోలేకపోవటం నేనెరుగుదును. ఏదైనా తెచ్చి ఇచ్చినప్పుడు, అన్నయ్యకే అన్నయ్యనే చెప్పుకోవాలి. మర్నాడు ఏదో చిన్న కోరిక నిరాకరించగానే, 'నువు ఊళ్ళో వాళ్ళ కంటికిచేస్తావు గాని, నాకెందుకు చేస్తావూ? నీ సంగతి నాకు తెలీదూ'

నా చెల్లెలే ఆమాట అన్నప్పుడు 'తెలీదు' అని తడువుకోకుండా అనే [illegible]ను.

మనుషులు స్వార్థంతో బతుకుతున్నారు. బతకరాదని చెప్పి ఫూలువు కాకు, వాళ్ళ స్వార్థంలోనే బతుకుతారు. నీ అరణ్య రోదనం. అరణ్య రోదనం పుస్తకాల నిండా ఉంది. చదివి చదివి తల పట్టిపోయింది.

ప్రేమ! న్యాయం! ధర్మం! డెమోక్రసీ పచ్చి అబద్ధాలు. నా మిత్రుడొకడు నందా రాజకీయాల గురించి గుండె బాదుకుంటూ, రోజూ వంద మందితో చెప్పుకుని, "ఇంత పచ్చి కలి ఎక్కడైనా ఉందా?" అంటాడు. వట్టి ఫూల్! ఉందిగా? కళ్ళ ఎదుట కనిపిస్తున్నదిగా!

వాడికి అన్నో తమ్ముడో ఇంకో డున్నాడు. వాడికి అమెరికా అంతరాతీయ రాజకీయాలు మాట్లాడినప్పుడల్లా కడుపు చరుపవుతుంది. "అమెరికా ఇలా నిరంకుశంగా ప్రవర్తిస్తుంటే ప్రపంచం ఎందుకు సహిస్తున్నదని!" అంటాడు.

ప్రపంచం సహించకపోతే అమెరికా ఆ విధానాన్ని మార్చుకునే ఉండేదిగా?

మంత్రులున్నారు, కంట్రాక్టర్లున్నారు, దొంగ వ్యాపారస్తులున్నారు, దొర వ్యాపారస్తులున్నారు, భూస్వాములున్నారు, కటిక దరిద్రులున్నారు. ధనికులు కాల్చిపారేసే సిగరెట్టు ఖర్చు తిండికోసం వెచ్చించలేనంత కటిక పేదవాళ్ళున్నారు. హైక్లాసు హొటలువాడు ఒక మనిషి తినే టిఫినుమీద తీసే లాభమంత రోజు కూలి సంపాదించలేని శ్రామికులున్నారు. ఇది చూసి లబోమని ఏడిచే వాళ్ళున్నారు. వాళ్ళను ఏడవనీండి. నే నేడవను.

ఇదంతా ఇలా ఉండగూడదు అని ఎవడన్నా అన్నప్పుడు మాత్రం నాకు తన్నబుద్ధి అవుతుంది. ఈ పరిస్థితులకు నేను కారణంకాను, వాడు ఆర్చేవాడూ, తీర్చేవాడు కాడు. ఇకనెందుకూ?

ఓ సారి మా పక్కింటాయన, నన్ను షూటింగు చూపిస్తానని తీసుకెళ్ళాడు. చూపించాడు. వాళ్ళేదో పాటు తిస్తున్నారు. ఆయన నాతో రహస్యంగా, "ఆ నటి అలా చెయ్య

With best compliments

for DEEWALI

DOLPHIN LABORATORIES (P) LIMITED,

3-6-561/1, HIMAYATNAGAR,

HYDERABAD-29.

కుండా ఇలా చేస్తే చాలా బాగుంటుంది కాదూ?' అన్నాడు.

"చెయ్యరు" అన్నాను.

"డైరెక్టరు చెబితే చేస్తుం" అన్నాడు.

"చెప్పడు" అన్నాను.

అప్పటికి సత్యం బోధపడి అ సంగతి అంతటితో పోనిచ్చా

ఏమిటో చెబుతున్నాను ... అవును, నేను రాధను పెళ్ల నన్నాను. రాధే ఏమిటి? వుడ్ సినిమా తారను పెళ్ళాడమన అ మాటే అని ఉండేవాణ్ణి.

"వాడెందుకు పెళ్ళాడతాడు? ఏ పదివేల కట్నానికో ఎం కూర్చున్నాడు" అన్నాడు మా మామ.

నన్ను గురించి ఎవరికీ ఎకు తెలీదు. నాక్కూడా ఎవ గురించీ ఎక్కువగా తెలీదు. అస ఎవరికీ ఎవరిని గురించీ ఏమీ దనే చెప్పొచ్చు. కథలూ, న కాలూ రాసె వాళ్ళకి వా పాత్రలను గురించి తప్ప. నన్నడి అదీ అనుమానాస్పదమే.

కాని నన్ను గురించి మా మామకు తెలిసినంత తక్కువ ఎవరికీ ఎవరిని గురించీ తెలీ అంటే నా ఉద్దేశం మా మామకు నన్ను గురించి ఏ తెలీదని. నేను పదివేలు కట్నా ఎరవేసి కూర్చున్నా నన్నది అయ తన జ్ఞానాన్ని బయట పెట్టుకున్న దుకు అన్నమాట కాదు — అ అంటే అందరూ తన తెలి సంతోషిస్తారని; మానవ మనస్తత్వ గురించి తన కెంత బాగా తెల గదా అని మెచ్చుకుంటారు గా అని

నిజానికి నాకు డబ్బంటే పరమ రోత! డబ్బు కోసం మనుషు కుక్కలూ, పందులూ — ఇంక హీనం కూడా కావటం నేను చూశాను: తాము హీనం అయిపో నట్టు నటించటం చూసి మరింత వాంతి చేసుకున్నాను. వెనక భత్రూజులది ఒక వృత్తిగా ఉండేది. అది ఈ నాడు అందరికీ హాబీ అయింది. బాగా డబ్బున్నవాడు పరమ చెత్త వాగుతూంటే, బిస్మిల్లా సన్నాయి ఆలకించే మొహాలు పెట్టిన వాళ్ళని కళ్ళారా చూశాను.

నాకు ప్రపంచమంటే రోత ఉన్నందుకు ఎవరూ ఆశ్చర్యపడ వద్దు. అందరివారా నేనే, ప్రపంచాన్ని కావలించుకునే వాళ్ళను చూసి మనస్ఫూర్తిగా రోస్తున్నాను.

చిన్నప్పుడు మా పెదనాన్న నాకు భగవద్గీతలో శ్లోకాలు చదివి

కొడవటిగంటి కుటుంబరావు

చెప్పేవాడు. ఎంతిమందిలోనో ఒక్కడు ఏదో చేస్తాట్ట. అలా చేసే వాళ్ళెంత మంది లోనో ఒకక్కడు ఇంకేదో చేస్తాట్ట. ఇలా తగ్గించుకుంటూ పోగా పోగా ఏనాడో ఒక్కడంటే ఒక్కడు జన్మరాహిత్యం పొందుతాట్ట. నన్నడిగితే ప్రతి బుద్ధి గల మనిషీ జన్మరాహిత్యం కోరాలి. నాకిటువంటి ప్రపంచంలో జన్మవద్దు.

నేను ప్రేమ వివాహం తప్ప చేసుకోనని ఒక యింబ్రహ్మ గెస్ చేశాడు. ఒకప్పుడు నాకు ప్రేమ అంటే వెంట్రుకవాసి నమ్మకం ఉండేది. ప్రేమ సినిమాలూ, ప్రేమ కథలూ చూశాక అందులో పది హేను వీసాలు ఎగిరి పోయింది. ప్రేమ వివాహాలు చేసుకున్న రెండు జంటల్ని పెళ్ళయిన కొంత కాలానికి చూశాక పూర్తిగా పోయింది.

కామం సత్యం, ప్రేమ మిథ్య. అదే నా సూత్రం. ఎవతెనో ప్రేమించ గలుగుతాననీ, దాన్ని పెళ్ళాడతాననీ నేను కలలో కూడా అనుకోవటంలేదు. ఒకవేళ నా ప్రయత్నం లేకుండా ప్రేమ అనేది నా మీద వచ్చిపడితే నేను పతనమైనట్టే. అనేకమంది పతనమయారు. నేను మాత్రం ఎందుకు కాకూడదూ? నా కేమన్నా కొమ్ములు మొలిచాయా?

రాధ నన్ను కామించి వచ్చి ఉంటే వద్దని ఉండను. కాని రాధను పెళ్ళి చేసుకోమంటే—

అతి హేయమైన, మహా నీచమైన ఈ ప్రపంచంలో దివ్యత్వంతో కూడినది ఒకటే ఉంది—సంగీతం. అది కల్ల బొల్లి న్యాయాలకూ, ధర్మాలకూ, నీతులకూ, ప్రేమలకూ, బోధలకూ అతీతమైనది. సంగీతం వింటావు, లోలోపల నీరై పోతావు. కాకుండా నిన్ను ఆపగల శక్తి ప్రపంచంలో ఏదీలేదు. దానికి సాంఘిక మర్యాదలు తెలీవు. నీ అనుమతి లేకుండానె నిన్ను నీరు చేసేస్తుంది.

అందుకే సినిమాలలో ప్రేమికులు తమ మైథునవాంఛపవిత్రంగా ఉన్నట్టు సెన్సారుకూ, ప్రేక్షకులకూ భ్రమ కలిగించటానికి యుగళ గీతాలు పాడతారు.

కాని సంగీతానికి చలించనివాళ్లు ఉంటారుట. వాళ్ళు స్థితప్రజ్ఞులు. జీవన్ముక్తులు. వాళ్ళది జన్మకాదు, అంచేత వాళ్ళ విషయంలో జన్మ రాహిత్య ప్రశంసలేదు.

రాధ కొంచెం బాగానే పాడుతుంది. అందుకని రాధను పెళ్ళాడటం బుద్ధితక్కువ. పెళ్ళాడమనకుండానే లతా పాడుతుంది, ఆశా పాడుతుంది, సుశీల పాడుతుంది. ఇంకా, పాడటానికీ పాట వినిపించటానికీ పుట్టిన ఖాన్ సాహేబులూ,

రవిశంకర్లూ, కన్నాలాల్లూ దరో
ఉన్నారు. రేడియో యుగంలో పాట
కోసం ఎవరూ రాధలను ల్సాడ
నవసరం లేదు.

2

మనుషులకు ఉద్యమా ష్టం.
అందుకే ఇన్ని అర్థంలేని సమా లు.
సాహిత్యం, సినిమా పిచ్చి, రటి
వళ్ళంటే అసహ్యం, లెవెల్ సిం
గుల దగ్గిరా, స్టూడియోల గేట్ల
ఎదురుగానూ నిలబడి వచ్చే య్యే
సినిమా కారులను చూడటం, రవతి
వెళ్ళి గుండు చేయించుక టం,
ఇటువంటివి ఎన్నో ఉద్యమా

ఎలాగైనా రాధను న కంటు
గట్టాలన్నది చిన్న ఉద్య ంగా
పరిణమించింది. అందులో న దగ్గిర
బంధువులూ, దూరపు బంధు లూ,
బంధువులు కాని వాళ్లూ, ద్దిగా
నేనంటే అసహ్యం ఉన్న ళ్ళూ
కూడా, ఆనాడు గాంధీగారి లుపు
విని జాతీయోద్యమంలోకి దిగ
బడ్డట్టుగా దిగబడ్డారు. వీ భి
మన్యుడిలాగా ఒంటరిగా ఈ ఉద్య
మాన్ని నీరు గార్చేశాను.

దింపుడు కళ్ళానికింద మా
అమ్మను ఉద్యమంలోకి దింపె ు.

"ఆ రాధనుట, పెళ్ళిట, సుకో
రాదుట్రా?" అన్నది మ్మ.
ఆ టకారాలు లేకపోతే నేను
బొత్తిగా మోరాయిస్తానని విడ
గెస్. నన్ను గురించి అందరు గెస్
చేసేవాళ్ళే.

"చేసుకోను లేమ్మా" అన్నా ు.

"ఏం?" అన్నదావిడ పడీ
కనపడని ఆశ్చర్యం ప్రకటిస్తూ

"నా కసలు పెళ్ళేమిటి? ద్దు."

"అయితే నేను మనవలనీ, నప
రాళ్ళనీ చూసే గీత లేదా ఏ ?"

"చిట్టితల్లి పిల్లలను చూ నే
ఉంటివిగా? విసుగెత్తలా?"

మధ్యమ పురుషం

ఏరులా ప్రవహిస్తున్న కాలాన్ని చూస్తూ
ఎందుకలా ఒడ్డులా నిలుచున్నావు
పెరుగుతున్న గిరిశిఖరాన్ని పరికిస్తూ
మరుగుజ్జులా ఎందుకలా ఉన్నావు.

గోళ్లు గిల్లుతూ కూచోవడం మానేసి
కూలంకషంగా ప్రవహించడం నేర్చుకో
నేలమీద పరచుకోవడం ఆపేసి
నిటారుగా పెరగడం నేర్చుకో.

కాళ్ళు చతికిలబడ్డ సీళ్ళలో
కమలాలేకాదు; క్రిములూ పుడతాయి
జడంగా ఎడంగా వున్న గుండెల్లో
శాంతియేకాదు; ధ్వాంతమూ పుడుతుంది.

చిరునవ్వులు విత్తవలసిన కేదారంలో
చింతనిప్పులు నారుపోయకు
జెండాలా రెపరెపలాడుతూ వుండే
జీవితాన్ని మడిచి వేయకు.

చీకట్లను శపించడం కట్టిపెట్టి
చిరుదివ్వె వెలిగించడం మంచిది
లోకాన్ని వెక్కిరించడం చాలించి
లోపాపు ఆవిష్కరించడం మంచిది.

సి. నారాయణరెడ్డి

అమ్మ కొంటెంగా నాతో 'అ ు! వాళ్ళ మాట చెప్పమాక ర ఖ గాయలు', అన్నది.

'చిన్నప్పుడు నేనూ అంతే ఖ ఉంటాను. నన్ను పెంచి పెద్ద సి నందుకు నీకు మహావీర చ క ఇవ్వొచ్చు'.

'వెధవా, నువ్విప్పటికీ ర ఖ గాయవే,' అన్నది అమ్మ.

'నువ్వు నన్ను కనకుండా ఉ కే ఇన్ని చిక్కులుండేవికావు. ం చక్రవర్తీ అనుకో!' అన్నాను.

'సరే, నీయిష్టం. చెప్పవల ది చెప్పా. నామాటెప్పుడు విన వు గనకా?' అని అమ్మ యుద్ధర గం నుంచి చాలాత్వరగా విరమించ హా గెలిచినంత పోజూ పెట్టింది.

అంతటితో ఆ ఉద్యమం గ ంధీ మహాత్ముడి సత్యాహింసల్లాగా ది లోకి రాకుండా పోయింది.

అందరికన్నా ఆలస్యంగా స ం బిగించినా ఆ ఉద్యమానికి న ము కులుగా పనిచేసిన మిగతా ళ్ళ కన్న అమ్మే మంచిది. అ కు కొంతయినా రాధమీద ఇష్టం ది. అది తనకు కోడలైతే బాగుం వని ఉంది. మిగిలిన వాళ్ళ కది క డా లేదు. అందులో కొందరు కేవ లమూ నన్ను ఓడించటమే ్ష గా పెట్టుకుని, రోడ్డుమీద ఖడాయి విన కాయను దారేపొయ్యేవాళ్లు అగి తోసే మనస్తత్వంతో, 'వాడు న్ని ఎందుకు చేసుకోడో చూస్తాం' ను కుని మరీ రంగంలోకి దిగారు.

నా చేతిలో చిత్తుగా ఓడిపో తూ ఒక్కొక్కరు ఒక్కొక్క వి గా పగ తీర్చుకున్నారు... దానికి న్న మంచి మొగుడే రాసిపెట్టి న్నా డేమో!... నువు చేసుకో న ంత మాత్రాన దాని పెళ్ళేమీ ఆగ ంలే. నీ సంగతి తెలిస్తే వాళ్లు న్ని నీకిస్తామనే అనరు— నేనే అన ... చచ్చుమాటలు. దానికి నాకన్న మంచి మొగుడు వస్తే నాకన్న సంతో షించేవాళ్ళుండరు. నేను దానికి మంచిమొగుణ్ణవుతానని నవ్వులకు కూడా నేనెవరితోనూ అనలేదు. దాన్ని చేసుకోమని అనమన్న ముస లాయన నన్ను వారం రోజులు చంపుకుతిన్నాడు— దాన్ని చేసుకో మని! పెద్ద జిడ్డు.

అయితే వాళ్ళందరి శాపనార్థాలూ ఫలించి రాధకు త్వరలోనే మంచి సంబంధం కుదిరింది.

'నువు చేసుకోకపోతే ఆగుతుం దేమిటి? ఫస్టాస్ సంబంధం వచ్చింది రాధకి!' అన్నాడొక త్రాష్టుడు.

వాడి మనస్తత్వం ఆలోచించు కుంటే నాకు ఒళ్ళంతా తేళ్ళూ, మండ్రగబ్బలూ పాకినట్టయింది. నేను చేసుకోనంటే రాధకి ఇక సంబంధమే రాదనే నమ్మకంతో నేను చేసుకోనన్నానని వాడి నమ్మక మన్నమాట! అంతకంటె హీనమైన ఆలోచన ఎలాఉంటుందో నాకీనాటికీ అర్థం కాలేదు. నేను అధముణ్ణి కావచ్చుగాని ఆ నీచుడనుకున్నంత అధముణ్ణి కావటం సాధ్యం కాదు. వాణ్ణి తప్పుపట్టి లాభంలేదు. అటువంటి మాటలు అనేకమంది అర్థం తెలియ కుండానే మాట వరసగా అనేస్తారు. మనిషికి బుర్ర చాలా తక్కువ. మనం మన మనుకున్నంత తెలివిగల వాళ్ళం కాం. మనని మెచ్చుకునే వాళ్ళనుకున్నంత తెలివిగల వాళ్ళం అసలే కాం.

రాధకి సంబంధం కుదరటానికీ పెళ్ళి ముహూర్తానికీ సందున ఒక చిన్న సంఘటన జరిగింది. దాంతో పైన చెప్పిన త్రాష్టుడిమీద నాకు పట్టరాని ఆగ్రహం వచ్చింది.

రాధకు సంబంధం కుదిరిన ి వారం రోజులకనుకుంటాను, నేను గుడివాడ వెళ్ళాను. తీరా ఆ వూళ్ళో అడుగు పెట్టాక నాకు జ్ఞాపకం వచ్చింది—రాధను ఆ వూరే ఇస్తున్నారు. జ్ఞాపకం వచ్చినా చేసే దేమీలేదు. అంత వూళ్ళో వాళ్ళు ఇల్లెక్కడో, వాళ్ళెవరో నాకు తెలీదు. నేనొక స్నేహితు డింటి కెళ్ళాను.

ఆ స్నేహితు డొక ఇంట్లో ఒక భాగంలో అద్దెకుంటున్నాడు. వాడు నాకు ఇంటి వాళ్ళను గురించి సర దాగా చాలా సంగతులు చెప్పాడు. వాడు చెప్పిన దాన్నిబట్టి ఇంటి వాళ్లు వింత మనుషులుగా కన బడ్డారు. ఇంటాయనకు నలుగురు కొడుకులూ, ఒక కూతురూనూ, ఇద్దరు కొడుకులకు పెళ్ళి అయింది. పెద్ద వాడి భార్య గడాచారి. నవ్వులకనటం కాదు. నిజంగానే ఆవిడకు రోజు విడిచి రోజు—బుధవారాలు తప్ప— పూనుతుందిట. చచ్చిపోయిన వాళ్లూ, దేవతలూ, వెంకటేశ్వర స్వామీ, చచ్చిపోయిన ఆమె తల్లీ వచ్చి ఆవిడమీద ఆవహించి, చూడ వచ్చినవాళ్ళ మనసులో ఉండే మాటలు చెప్పి, సలహాలూ అవీ ఇస్తూ ఉంటారుట. ఒక్కొక్కప్పుడు ఆవిడ చేప్పేవి నిజం కూడా అవుతా యిట. ఆవిడచెప్పే మాటలు నిజ మవుతాయని నమ్మేవాళ్ళు ఆ చుట్టుపక్కల వందల సంఖ్యలో ఉన్నారుట.

అసలే అయోమయమైన జీవి తంలో నా ప్రాణాని కిది సరికొత్త అయోమయం. అందుచేత నేను, నా స్నేహితుడు వద్దంటున్నా వినకుండా ఇంటాయన పరిచయం చేసుకు న్నాను. ఆయన ఇంత పెద్ద కం బొట్టు పెట్టుకుని ముందు వసా రాలో చెక్కబల్ల మీద కూర్చొని నాకు దర్శన మిచ్చాడు. ఆ రోజు

బుధవారం. అందుచేత దయ్యాలూ, దేవతలూ వగైరాలకు అటువిడువు.

ఆయన నా దగ్గిర తమ యింటి గుట్టు లేవీ దాచలేదు.

"నా పెద్దకోడలు క్రితం జన్మలో ఒక మునీశ్వరుడి భార్య. కించిత్తు పాపం తీర్చుకునేందుకు ఈ జన్మలో ఇలా పుట్టింది. ఈ అవతారం చాలించాక తిన్నగా పార్వతీదేవి వద్దకు వెళ్ళిపోతుంది. అసలు దాని పేరే దుర్గ. దాని పుణ్యమా అంటూ ఐహిక బంధాలనుంచీ, భయాల నుంచీ విముక్తి పొందాం. మా అల్లుడు మూడు నెలలకు పోతా డనగా మా కోడలు ఘడియతో సహా చెప్పేసింది. మొగుడు పోయినప్పుడు నా కూతురు కంట తడి పెట్టలేదు. ఎందుకూ? అతను అస్తమానం దానిదగ్గిరేఉంటున్నాడు. మా రెండో కోడలు వచ్చే వైశాఖంలో మంచానపడి శ్రావణంలో పోతుంది. అయితేనేం? మాకే విచారమూ లేదు. అలా రాసిపెట్టి ఉంది. దుర్గ ముందుగానే చెప్పేసింది. మన బాధలు సగం భయం వల్లనేనూ. అన్నీ తెలిసినమీదట మరి భయం దేనికి? కాడేనూ అని తెలిసిపోతూంటే సామని ఎవరు భయపడతారూ? మా దుర్గ మా పాలిటి అఖండ జ్యోతి. మేం దారి వెతుక్కో నవసరంలేదు. ఈ మధ్యని అది మా మూడో వాడికి దక్షిణం నుంచి సంబంధం రాబోతున్నదని చెప్పేసింది. అలాగే వచ్చింది. ఇంకెందుకూ ఆలోచనా? సరే ననేశాను వచ్చే నెలలో ముహూర్తం కూడా అనుకున్నాం" అన్నాడు ఇంటి పెద్ద.

ఈ రకంగా జీవిస్తున్న వాళ్ళు ఈ పుణ్య భూమిలో చాలామంది ఉండొచ్చు. కాని నేను ఇటువంటి వాళ్ళను చూడటం ఇదె మొదలు. మొదట ఆయన మాటలు వింటు

న ప్పుడు నా కా జీవితంలో ఏదో ఆ ర్షణ కనబడింది. కాని తరవాత ఆ ోచిస్తే ఎందుకో అసహ్యం వే ంది. ఆ జీవితంలో వ్యక్తిత్వం లే . చ ్చినవాళ్ళకూ, బతికిన వా ళ్ళకూ తేడా లేదు. వాళ్ళు తా ్ళను చూసి పాములనుకోరేమో గా పాములను చూసి కూడా తా ళ్ళకింద కట్టేసేటట్టు కనబడ్డారు. అ ం జీవితం?

చాలా బాగుందండి! అయితే వచ్చే నెల్లో మీ యింట బాజాలు మో గుతా యన్నమాట!" అన్నాను.

ా జా లు మోగటు మనే మాట ఆం నకు నచ్చినట్టు లేదు. ఆయన అ ో రకంగా మొహం పెట్టి,

"అదంతా విధిలిఖితం ప్రకారం జరిగి పోతుంది. మన కర్తృత్వం ఏమీ లేదు. వచ్చే నెల పెళ్ళి జరిగే పోయింది. మనమింకా ఒక నెల వెనక ఉన్నాం, అంతే! మా దుర్గకు ఒక్కత్తెకే భవిష్యత్తులోకి వెళ్ళగల శక్తి ఉన్నది. మావాడి పేరు కృష్ణ మూర్తి. వాడి పేరుకు అతికే పేరు గల భార్య వస్తుందనికూడా అది చెప్పేసింది," అన్నాడాయన.

నా బుర్రలో చిన్న దీపం మిణుకు మన్నది.

"పిల్ల దేవూరు?" అన్నాను.

మిణుకు మనే దీపం కాస్తా మతాబాలాగా వెలిగింది. రాధకు కుదిరిన సంబంధం ఆ కృష్ణమూర్తే!

3

తప్పించుకు తిరుగువాడు ధన్యుడన్నా డొకసుమతి. నేను ధర్మజ్ఞుణ్ణే. నేను లోకంలో కుళ్ళు అన్వేషించేది కేవలమూ తప్పించుకు తిరిగే సదుద్దేశంతోనే. నా అంచనా ప్రకారం నేను ఒకరకమైన స్థితప్రజ్ఞుణ్ణి. చాలావాటాగాని మరమ్మతులకు పోను. పెద్దవాళ్ళు చిన్నవాళ్ళను చావగొడుతుంటే చలించకుండా ఉండగలను. దేశం నిండా రాజకీయ ద్రోహాలూ, సంఘంనిండా అమానుష చర్యలూ జరుగుతూంటే వాటిని పట్టించుకో లేదు. ఇంతబలంఉన్నాకూడా నాలో ఒక చిన్న మనోదౌర్బల్యం ఉన్నది. నేను ద్వేషించేదాన్ని మార్చాలనని తోచినప్పుడు మటుకు ఇంకా ఊరుకోలేను. ఎవడన్నా తన భార్యను చావగొడుతుంటే అడ్డం వెళ్ళ వాణ్ణి తన్నాకో, ఆ తరవాత ఆ ఆడదాన్ని వాడితో కాపరం చేసి మరింత హింసలపాలు కానివ్వను; నేనే తెచ్చి సాకుతాను. నా వివాహ సమస్య ఏ నాటికి ఈ విధంగా పరిష్కార మవుత దన్న భయం నాలో లేకపోలేదు. అదే నాకున్న ఒక్క దౌర్బల్యమనూ.

రాధను పెళ్ళాడ నిరాకరించిన నేను దానికి ద్రోహం చేశానని అంతరాంతరాలలో కూడా అనుకో లేదు గాని, ఆ బతికున్న దయ్యాల కొంపలోకి దాన్ని పోనివ్వటం ద్రోహమేమో ననిపించింది.

దీన్ని ఫస్ట్‌లాస్ సంబంధం అన్న ఆ తాత్రిష్టుడి మీద చచ్చే కోపం వచ్చింది.

ఈ పెళ్ళి తప్పించాలి. అనువులువుగా, రెండో కంటి వాడికి తెలీకుండా తప్పించొచ్చు. ఆ రమ్మమావగారికి ఆకాశరామన్న ఉత్తరం ఒకటి రాసి విజయవాడ స్టేషనులో పోస్టు చేశాను. టంకం పొడిగాగా ఒక్కటే ముక్క: "మీరు మీ అబ్బాయికి చేసుకుందా మనుకుంటున్న ఫలాని అమ్మాయి ప్రవర్తన చాలా చెడ్డది."

టంకం అతికింది. మీ సంబంధం మా కక్కర్లేదని గుడివాడ నుంచి రాధ తండ్రికి ఉత్తరం వచ్చింది.

దయ్యాలతో సహా జీవనం చేస్తున్నారే గాని వాళ్ళూ మామూలు మనుషులే! దుశ్శీలను కోడలుగా చేసుకోవడానికి హడలిపోయాయి. దుర్గమ్మ చెప్పిన జోస్యం తప్పయినందుకు మథన పడ్డారా? ఏమో? వాళ్ళే మైతే నాకేం? రాధను ఘోరమైన జీవితం నుంచి తప్పించి, నాకు చాతనైన సహాయం చేశాను. ఈ ఆలోచనతో నా వీపు నేనే చాలాసార్లు తట్టుకుని లోలోపల పొంగిపోయాను.

ఒక్క విషయంలోనే నేను పప్పులో కాలువేశాను.

"వీడే సంబంధం పడగొట్టి ఉంటాడు" అని ఒక దుష్టుడు సరిగా గెస్ చేశాడు.

"వీడీ మధ్య గుడివాడ కూడా వెళ్ళొచ్చాడు. ఇందుకే అయి ఉంటుంది" అన్నాడు మరో దుష్టుడు.

నా చుట్టూ ఉచ్చు బిగుస్తున్నది. నేను వెళ్ళింది ఏకంగా పెళ్ళివారి ఇంటికేనని బయటపడటం మాత్రమే తరవాయి.

"ఏంరా, వాళ్ళ రాధని నువు చేసుకోక పోగా దానికి వచ్చిన సంబంధాలు కూడా చెడగొట్టు తున్నావుటగా?" అన్నది అమ్మ, టకార ప్రయోగంతో తనమీద కర్తృత్వం లేకుండా చేసుకుని.

"నీ కేమన్నా పిచ్చాయేమ్మా? నేను చేసుకుందా మనుకున్నదాన్ని నా క్కాకుండా ఇంకోరికిస్తే సంబంధం చెడగొట్టానన్నా అర్థం వుంటుందిగాని—"

"మరి వాళ్ళంతా అట్లా చెప్పుకుంటారేం?" అని, మనుషుల బుద్ధి తక్కువమీద అమ్మ విసుక్కుంది.

ఇంతలో కోడూరుపీడ శ్రాప మీదుగా పోయిం దన్నట్టుగా జనం నన్ను గురించి చెప్పుకోవటం మానే శారు. రాధ మేనత్త — పెళ్ళి ప్రయత్నాలకి తోడొచ్చింది, పాపం వీధిలోపోయే సోదిమనిషిని పిలిచి సోది చెప్పించింది. ఏదో దుష్టగ్రహం అడ్డు తగిలి కావలసిన పెళ్ళి చెడగొట్టినట్టు చెప్పింది.

ఆ దుష్టగ్రహాన్ని నేనే నన్న సంగతి నాకు తప్ప ఇంకెవరికీ తెలీదు— సోదిచెప్పిందానికి మొదలే తెలీదు. నాకు పరమానందమయింది.

ఒకరోజు రాధ మాయింటి కొచ్చినప్పుడు అమ్మ పరామర్శింవుగా, "ఇట్లా అయిందేవిటే? అవతల వాళ్ళు సబంధం ఎందుకు మాను కున్నారుట?" అని అడిగింది.

"ఏదో దుష్టగ్రహం వాళ్ళ దగ్గిరికి వెళ్ళి ఈ సంబంధం చేసుకోవద్దని చెప్పిందిట" అన్నది రాధ నాకేసి భావగర్భితమైన చూపొకటి విసిరి.

"అంతదాకా అవసరం లేదు. ఆ ఇంటి పెద్దకోడలుకు పూనకం వచ్చి ఏంచెయ్యమంటే అది చేస్తారు. ఆ సంగతి నీకు తెలుసా? నీకు అవుతుందన్న ఆడబడుచు పునిస్త్రీగా ఉండగానే దాని మొగుడు పోతాడని వాళ్ళకు తెలుసుట. వచ్చే శ్రావణమాసంలో వాళ్ళ రెండో కోడలు చస్తుందిట. వాళ్ళా విషయం నిశ్చింతగా ఉన్నారు. వాళ్ళు మనుషులు చెప్పేది వినరు. దయ్యాలూ, దేవుళ్ళూ చెప్పేదే వింటారు." అన్నాను.

రాధ కళ్లు పెద్దవిచేసి నా స కాసేపు తేరిపారజూసింది.

"ఇంకా సంబంధా లేవై గా చూస్తున్నారుటేం?" అన్నది అ .

"ఈసారి సంబంధం కుది (తే మా అమ్మా నాన్నా బ్రహ్మరు(డి క్కూడా చెప్పరుట," అన్నది ర ధ.

కాని, పాపం, రాధ ధై ం ఎందుకూ పనికి ర లేదు. ధ చెడ్డదని ఆ గుడివాడ వాళ్ళు గా దుష్ప్రచారం చేశారు. వా ళ ను తప్పు కట్టి ఏం లాభం? ని సంబంధం ఎందుకు వదులు కు రని పదిమంది అడిగితే ఏదో ఒకటి చెప్పి ఆత్మసమర్థన చేసుకోవాలి గద. సమర్థన చేతగాని వాళ్ళకు ఆత్మలుండీ, ఉండకా ఒకటే. అయితే వాళ్లు ఆకాశరామన్న పేరెత్త కుండా చచ్చిపోయిన తమఅల్లుడో, వెంకటేశ్వర స్వామో చెప్పా ఠన్నారు. దాంతో జనానికి రాధ దుశ్శీలం పైన మరింత బాగా గురి కుదిరి ఉంటుంది.

ఏమైనా రాధకు సంబంధాలు ఆట్టే రాలేదు. వచ్చిన ఒకరిద్దరూ ఆ గుడివాడ సంబంధం వెనక్కు పోవటానికి కారణమేమిటి?" అని గుచ్చి అడిగారు. మొత్తానికి వచ్చిన సంబంధాలు నిలవలేదు.

కోతి పుండు బ్రహ్మరాక్షసిగా పరిణమించింది. రాధను వాళ్ళ అమ్మా, నాన్నా దగ్గిర్నుంచీ కాకులల్లే పొడవసాగారు. తల్లి పచ్చగన్నేరు పప్పులు తినటానికి ప్రయత్నించినట్టు తెలిసింది.

మూఢ లోకం, కూతురికి పెళ్ళి కాకపోతే తల్లిదండ్రులు ఆత్మహత్యలు చేసుకుని మానం నిలబెట్టుకుంటారుట! పైసా నిలవ చెయ్యని

మానం. ఇటువం మను షులు కథల్లోనూ, నిమాల్లోనూ ఘరానామనుషులు వచ్చు. నా దృష్టిలో గాడిదలు— ద్ద గాడిదలు.

నా దౌర్బల్యానికి ను శిక్ష పొందక తప్పదని తోచిం. నేను ఎంత హీనుణ్ణయినా కివాణ్ణి మటుకు కాను, రాధ ళ్ళింటికి వెళ్ళి, రాధ నాన్నన "ఏం మావయ్యా!" అని పలకరి ను.

"ఇదెప్పటినుంచీ?" న్నట్టు చూశాడు.

"అత్తయ్య కేదో నుస్తీ చేసిందిట?" అన్నాను.

"ఎందుకు చెయ్యదూ?" అన్నాడాయన.

"అయితే రాధను నాకిచ్చి పెళ్ళి చెయ్యండి" అన్నాను.

"చెప్పవూ!" అన్నాడాయన.

రాధను పెళ్ళి చేసుకున్నాను. నన్నెవరూ ప్రోద్బలం చెయ్యలేదు. నా విశ్వాసాలలో నాకు విశ్వాసం ఉండి అలా చేశాను. (తమరలా చెయ్యి అడ్డం పెట్టుకుని నవ్వక్కనవసరం లేదు. తమ విశ్వాసాలలో విశ్వాసం ఉన్నవాళ్ళు తమ రనుకున్న దానికంటె చాలా అరుదు!)

నేను పతనమయింది రాధను పెళ్ళి చేసుకోవటంలో కానే కాదు.

నిన్న కాఫీ కలుపుతూ రాధ లతా మంగేష్కరు పాడిన పాటేదో పాడుకొంటుంటే, "రాధా నువ్వు పాడితే లతకన్న బాగుందేమిటి?" అన్నాను.

మరుక్షణం నా శరీరం జలదరించింది. ఈ పతనం ఎక్కడ ఆగుతుందో నాకే తెలీదు,

□□□

దీపావళికి ఇంటింటిని

అలంకరించే కి

మా శుభాకాంక్షలు

విజయా సైంటిఫిక్ ఎక్విప్‌మెంట్సు

లేబరెటరీ ఫర్నిషర్సు

రాష్ట్రపతి రో
సికింద్రాబాదు

కాంగ్రెసు ఆఫీసు రోడ్డు
విజయవాడ - 2.